ఆంధ్రరాష్ట్రి నవస్య : రంగా, పట్టాభిగార్ల ప్రకటనలు
1, 2-వ పేజీలు

ఆంధ్రపత్రిక

317063

హైద్రాబాద్ మంత్రివర్గ పునర్నిర్మాణ ప్రయత్నము
3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 34 THURSDAY 6th MAY 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

పాలస్తీనా యుద్ధరంగాలకు ఆరబ్ సేనావాహిని కదలిక

మూడుముఖాలుగా ఒకేసారి దండయాత్రకు ఆరబ్బుల వ్యూహం

డమాస్కస్, మే 4: ఆరబ్ సేనావాహినులు పాలస్తీనా యుద్ధరంగములవైపు సాగిపోనారంభించినవనీ ఉత్తర, దక్షిణ, మధ్య, పాలస్తీనా రంగాలలో ఒక్కుమ్మడి దండయాత్ర ప్రారంభించుటకు ఆరబ్బులు పన్నిన వ్యూహము తయారైనదనీ, రాయిటర్ ప్రత్యేక విలేఖరి సెఘూర్ మైన్స్ డమాస్కస్ నగరమునుండి రేడియో ద్వారా వర్తమానం పంపెను.

"సాయుధశకట సహితమైన ఇరాక్ సైనికదళము కొద్దిరోజే యీరోజే ట్రాన్స్ జోర్డాన్ చేరుకొనెను. బ్రిటిష్ సైనికోద్యోగులచే తర్ఫీదుపొందిన అబ్దుల్లా సైనికదళంతో యీ ఇరాన్ సైనికదళం కలసి, పాలస్తీనా సరిహద్దులను దాటుటకు ఉద్యమించును. నేను పాలస్తీనానుండి బయలుదేరి ట్రాన్స్‌జోర్డాన్‌నుంచి సిరియాకు ప్రయాణము చేసితిని. నా యీ రెండు వందల మైళ్ల ప్రయాణము సందర్భమున యోఆఖ్ పర్వతశ్రేణులనుంచి పాలస్తీనా వైపుకు ఇరాక్ సాయుధశకట సహిత సైనికదళము కదలిపోవుట నేను చూచితిని.

ఈ దళమునకు పురోభాగమున ఇరాక్ మోటార్ సైకిల్ స్కౌట్లు మార్గముబెంబడి రాకపోకలను తొలగించుచూ, దళము సాగిపోవుటకు యే ఆటంకములేకుండా చేయుచుండిరి.

ఆరబ్ సైన్యములు కొలదిరోజులలోనే పాలస్తీనాలో ప్రవేశించగలవని, ఆరబ్ సేనాని పాలియల్ దినాల్ కోపూజ్ ఊహించుచున్నాడు. పాలస్తీనాపై దండయాత్రకు సంబంధించి వ్యూహములను ఇటీవల ట్రాన్స్ జోర్డాన్ రాజధానియైన అమ్మాన్ నగరమునందు,

(3-వ పేజీ చూడుడు)

అంతస్ సలాం ఆవరణ నిరశన దీక్ష

న్యూఢిల్లీ, మే 4: గాంధీజీ శిష్యురాలు, నేవగ్రామ్ ఆశ్రమ నివాసినియైన అంతస్ సలామ్ బహవల్పూర్ సంస్థానమందలి దేరా నవాబ్ సాహెబ్‌లో తిరిగి ఆ పురాణాంత నిరశనవ్రతము పూనినది. సంస్థానాధికారులు అసహృత . శశు త్రీపునర్దరణకై ప్రయత్నములను చేయక నిర్లక్ష్యం చేయుచుండుటచే ఆమె నిన్న ఉదయము నుండి నిరశనదీక్ష వహించినది. ఆమె చాల వెంటనుండి పునర్దరణ కార్యక్రమ మూరోనే పాటుపడుచున్నది.

మౌలానా ఆజ్ఞాన్

న్యూఢిల్లీ, మే 4: కాశ్మీర్ స్వాతంత్ర్య దినోత్సవములలో పాల్గొనుటకై విశ్వవిద్యాభిషణ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మే 9 వ తేదీన శ్రీనగర్ జిల్లా మే 11 న ఢిల్లీ తిరిగివచ్చును.

"కొత్త రాజ్యాంగం ప్రకారం జరిగే తొలిఎన్నికల నాటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగలదు"

పట్టాభి సీతారామయ్యగారి ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, మే 4: "నూతన రాజ్యాంగము ననుసరించి జరిగెడి తొలి ఎన్నికల నాటికి ఆంధ్రరాష్ట్రము ఏర్పడి తీరును. రాష్ట్రము విషయమై మనము ఎంతతక్కువగా మాట్లాడిన అది అంత త్వరితముగ ఏర్పడును. అయినప్పుడు కానప్పుడు రాష్ట్రమును గురించి అధికముగ ప్రసంగించినచో అది త్వరగా ఏర్పడకపోవుటటుండ, మరిన్ని చిక్కులు, ప్రతిబంధకములు ఏర్పడుటకు అవకాశమేర్పడును." అని కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేడు నేనడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరముగ తెలిపిరి.

డాక్టరుపట్టాభిగారు నేడు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుండి చెన్నపట్నం వెళ్ళుచున్నారు. నేడు వారిని ఇచ్చట సందర్శించి రాజ్యాంగచట్టము ప్రకారము యీనాడు దృష్ట్యా ఆంధ్రరాష్ట్రము ఏర్పాటుకు నిర్ణయింపబడిన కాలపరిమితి ఎంత అని అడిగితిని. దానికి వారిట్లు సమాధానమిచ్చిరి: కాలపరిమితి అను ప్రశ్న లేనేలేదు. ప్రధానామాత్యులు ప్రజాపరిషత్తు సమావేశములలోను, విశాఖపట్నంలో చేసిన ఉపన్యాసములలోను స్పష్టమైన ప్రకటనలు చేసియేయున్నారు. అయినప్పుడు కానప్పుడు అధికముగ ప్రసంగించినందువల్ల ఆంధ్రరాష్ట్రము త్వరగా ఏర్పడదు. మన మంచరము పరిధర భాషా ప్రాంతీయులలో సామరస్య భావములు పెంపొందించుటకు కలిసిమెలిసి కృషి చేయవలసిన చిహ్నములును, ప్రసంగములు, ప్రకటనలు, చర్చలు, జోస్యములు అన్నియు విభేదములు, కలహములు సృష్టించుటకే తోడ్పడును. ప్రతివారును తమ వాదమును స్థాపించుటకు చర్చలు మీద మాటలలో పంచేహములేగు. కాని పరిపాలనా అధికారము కలుగుటకు కాకుండ ఎప్పుడు తొలిన నూటలతో అప్పుడు ఉద్ఘాటించుచుండుట అపార్థము కలుగుటకు అవకాశమిచ్చును. ఒక్కమాటలో చెప్పవలెనన్న మనము ఆంధ్రరాష్ట్రము విషయమై ఎంతతక్కువ మాట్లాడితే అది అంత త్వరితముగ ఏర్పడును. నూతన రాజ్యాంగము ననుసరించి జరిగెడి తొలి ఎన్నికలకు పూర్వమే అది తప్పక ఏర్పాటగును.

ప్రశ్న: మనరాష్ట్రము ఏర్పడుటకు 290-వ సెక్షను ప్రకారము కన్కరెంటు యూజ్ జరుగవలసినదేనా?

సమా: నూతన రాజ్యాంగము ఆమోదింపబడినదాదుట, రాష్ట్రసమస్య ఈ 209 వ సెక్షనులోని అన్ని ప్రతిబంధకములను ఎదుర్కొనవలసియుండును అనే హామీ ఉన్నది. కాని ఇప్పుడు, భాషా ప్రయుక్తముగ ఏర్పడిన ఘనరాష్ట్ర విభజనమైయో చించుటకు ఒక సంఘము ఏర్పాటు చేయబడినచో అది 1947 లో మార్పుచేయబడిన 290-వ సెక్షను ననుసరించి జరుగును కాని, 1935 రాజ్యాంగ చట్టమునందలి 290-వ సెక్షను ననుసరించిగాని, 1948 రాజ్యాంగ చట్టము నందలి 290-వ సెక్షను ననుసరించిగాని

(2-వ పేజీ చూడుడు)

రష్యాతో కొలంబియా తెగతెంపు

అధికార ప్రకటనపు

బొగోటా, మే 5: రష్యాతో రాజకీయ సంబంధములన్నిటినీ తెగతెంపులు చేసికొనుచున్నామని గతరాత్రి కొలంబియా మాస్కోకు తెలియజేసినది. వచ్చే వారములో సోవియెట్ రాయబారవర్గము వారు కొలంబియాను వీడిపోవలెననిగూడా తెలియజేయబడినది.

బొగోటా పోలీసుచర్యమంతయు నేడు రద్దు గావింపబడినది. వారిస్థానే రిజర్వు దళములు పనిచేయును. అఖిల అమెరికా సమావేశ సమయమున కొలంబియాలో జరిగిన విప్లవములో పోలీసులుగూడ ఎక్కువగా పాల్గొనిరి.

1500 మరణములకు బొగోటా నగర విధ్వంసనమునకు హేతుభూతులైన కొలంబియా విప్లవము కమ్యూనిస్టు ప్రేరేపితమని అమెరికా సమావేశ ప్రతినిధులారోపించినారు.

మౌలానా ఆజ్ఞాన్

న్యూఢిల్లీ, మే 4: కాశ్మీర్ స్వాతంత్ర్య దినోత్సవములలో పాల్గొనుటకై విశ్వవిద్యాభిషణ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మే 9 వ తేదీన శ్రీనగర్ జిల్లా మే 11 న ఢిల్లీ తిరిగివచ్చును.

ఇండోచైనాలో నూతన ప్రభుత్వస్థాపన ప్రయత్నములు

వీట్‌నాంతో సంప్రతింపులకు ఫ్రెంచిప్రతినిధుల సైగాన్ ప్రయాణం

సైగాన్, మే 4: వీట్‌నామ్‌లో తాత్కాలిక కేంద్రప్రభుత్వము నేర్పరచుటకు తోడ్పడే నిమిత్తం మాజీ చక్రవర్తి బావోదాయ్ ప్రతినిధులు రేపు ఆదివారం నాడు సైగాన్ రాగలరని వార్తలు తెలుపుచున్నవి.

ఇండోచైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ఎమిలీ బోలార్టు ప్రతినిధులైన రేమండ్ బోస్యూగూన వారితోనూ సైగాన్ వచ్చునట.

ఫ్రాన్సుకూ, వీట్‌నామ్‌కూ రాజీ కుదిరే అవకాశములున్నవని దక్షిణ వీట్‌నామ్ అధ్యక్షుడు జనరల్ వాన్‌జూవన్ అన్నాడు.

ఫ్రాన్సుగా ఏర్పడబోయే తాత్కాలిక కేంద్ర ప్రభుత్వంతనను ఉభయపక్షాలకూ సమాధానం కుదరటమేగాక, ఫ్రెంచి యూనియన్‌లోపల వీట్‌నామ్ ఏ ప్రతిపత్తి ననుభవించగలదో గూడ నిర్ణయం కాగలదట. జనరల్ జూవన్ ఈ మూల్య ప్రభుత్వమునకు కథిపతిగా నుండును.

అయితే టాంకిన్, అన్నామ్‌లలోని జాతీయవాదులు లేదు విప్లవనాయకుడు డా॥ హోచిమిన్ లేక ఏ ప్రభుత్వము సైనా ఫ్రెంచిచెడనికూడా కొంచెం భయపడుచున్నారు. వారు జనరల్ జూవన్ ఆధిపత్యము నంగీకరింపబోరట.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి ఉపసంఘం

గురువారం స్థిరీకరణ జరుగగలదు

లేక్ సక్సెస్, మే 4: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి రేపు గురువారము రోజున తిరిగి సమావేశ మైనప్పుడు, ఇండియా పాకిస్థాన్‌ల తగాయిదాయే ఎజండాలో తొలి నిష్పక్షపాతయోగ్యం కాగలదు. కాశ్మీర్ విషయమై మండలి గురువారము నాటి సమావేశమే తుది సమావేశము గావచ్చునని, కాశ్మీర్‌కు వెళ్ళనున్న సౌహార్ద సంఘ నియామకము, జనవాక్య నిర్ధారణ కార్యక్రమ పాలకవర్గము మొదలగు వాటికి సంబంధించిన పని యాలస్తు లాంఛన ప్రాయంగా రేపు గురువారంనాడు పూర్తికాగలదని తెలియుచున్నది. భద్రతా మండలి నూతన అధ్యక్షుడు అలెజాండ్రి పెరాండి (ఫ్రాన్సు) కాశ్మీర్ వ్యవహారానికి సంబంధించిన మామూలు కార్యక్రమాలు పూర్తి కాగలవని తెలియుచున్నది. భద్రతా మండలి నూతన అధ్యక్షుడు అలెజాండ్రి పెరాండి (ఫ్రాన్సు) కాశ్మీర్ వ్యవహారానికి సంబంధించిన మామూలు కార్యక్రమాలు పూర్తి కాగలవని తెలియుచున్నది.

గ్రీసులో కమ్యూనిస్టుల పైచర్యలు

128 మందిపై మరణశిక్ష అమలు

ఏథెన్స్, మే 4: 1944 డిసెంబరులో జరిగిన వామపక్ష తిరుగుబాటులో ప్రమేయం వున్న కమ్యూనిస్టులు 151 మందిని ఉరితీయవలసిందని గ్రీస్ ప్రభుత్వము ఉత్తరువుచేసెను. ఈరోజు యిందు 24 మందిని కాల్చివేసిరి. ప్రస్తుతం కారాగారబద్ధులైవున్న 128 కమ్యూనిస్టులు పంపుకొన్న కనికరింపవలసిందను విజ్ఞప్తిని ప్రభుత్వం త్రోసివేసింది. ఈ 128 మంది అప్పుడే ఉరితీయబడినట్లు ఏథన్సు వార్తా సంస్థ ప్రకటించింది. ఈ వార్త అధికారపరిత్యాగ ధృవపడలేదు. ఇంకా 830 మంది విద్రోహుల విజ్ఞప్తులు విచారణ కాలస్థితి యున్నది. 10 రోజులలో ఇవి తేలగలవని సమ్మిళితవ్యవహారాల మంత్రి ప్రకటించెను. లాడాస్ మంత్రి హత్యానంతర్భాగుల విచారణకుగాను 100 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి. లాడాస్ స్థానే మంత్రి అయిన కౌన్‌స్టాంటైన్ సంపన్ 1000 మంది కమ్యూనిస్టులు ఉరితీయ విధించుటకు ఇంకను ఉరితీయబడలేదని వారిని వెంటనే ఉరితీయవలసిందని మంత్రివర్గంపై కొత్తిడి తెస్తున్నారని తెలుస్తున్నది.

నిర్వహించు పాలకవర్గమును దేశద్రోహులు చేయు నధికారము భద్రతా మండలికి ఉన్నది. సౌహార్ద సంఘమునందు, జెక్కియం, కొలంబియా, జకోస్లావేకియా అర్జెంటీనా ప్రతినిధులు సభ్యులుగ నియమింపబడిరి. మరియొక సభ్యుని జకోస్లావేకియా అర్జెంటీనాలు కలసి యెంచుకొనగలరు. ఒకవేళ యీ రెండు రాజ్యములు ప్రతినిధులు ఎంపికలేనియెడ, యీ సభ్యుని భద్రతామండలి అధ్యక్షుడే నియమించుచున్నాడు. అధ్యక్షుడు లాబానని నియమించుచున్నాడు. అధ్యక్షుడు లాబానని నియమించుచున్నాడు.

మే 15 తర్వాత పాలస్తీనా ఐక్యరాజ్యసమితి తాత్కాలిక పరిపాలన

క్యూబా ప్రతిపాదకకు ఆమోదము

లండన్, మే 5: "మే 15 వ తేదీన పాలస్తీనాలో బ్రిటిష్ అధికారం సమాప్తమయినప్పుడు అరాజకం రాకుండా నివారించుటానికి ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పవలసియుండు ఆలోచించవలెను" అని క్యూబా ప్రతినిధి ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి రాజకీయసంఘం నిన్నటి రాత్రి ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 33 మంది, ప్రతికూలంగా 7 మంది వోటుచేశారు.

తాము నిర్మించుచున్న మీదట పాలస్తీనాలో అరాజకం, రక్తపాతం రాకుండా నివారించుటానికి సమితి ఈ పనిని చేయవలసి వుంటుందనీ, ప్రస్తుత క్లిష్టపరిస్థితి ననుసరించే తామా సూచనను చేశామనీ, శాశ్వత పరిష్కారమార్గంగా ఉద్దేశించబడినీ, బ్రిటిష్ ప్రతినిధి క్రేచ్‌లోస్క్ (రక్షణరాజ్య మంత్రి) విజ్ఞప్తి చేసినమీదట, క్యూబా ప్రతినిధి ఈ సూచనను ప్రతిపాదించారు.

బ్రిటిష్ ప్రతినిధి ఫ్రాన్సిస్ ఎల్ ఫాక్ బ్రిటిష్ సూచనను వివరిస్తూ, అది హేతు

(3-వ పేజీ చూడుడు)

"రష్యావైఖరి మారకపోతే మైత్రి అసంభవం"

బ్రిటిష్‌విదేశవిధానంపై కామన్సుచర్చ: ఎర్నెస్ట్ బెవిన్ వివరణ: బట్లర్ హెచ్చరిక

లండన్, మే 4: "సోవియెట్ యూనియన్‌లో అత్యధిక భాగం ఆసియాఖండంలోనే వుండటంవల్లనూ, ప్రపంచ మంతటా కమ్యూనిజం వ్యాపింప జేయాలని రష్యా కోరటంవల్లనూ, దాని దుష్ప్రవర్తనలు త్వరలోనే కనపడగలవు. సోవియట్ 'సామ్రాజ్యం' క్షీణదశపట్టు నడుస్తున్నదని ఎవరయినా గమనించగలరు. పర్షియా, బర్మాల మీద రష్యా చేసిన ఒత్తిడిని మనం ఎరిగే వున్నాము. కాని నిజంగా రష్యన్ ప్రమాదం పాలస్తీనా, ఇండియాలలో విజృంభిస్తుంది. కొంతవరకు దూరప్రాచ్యంలోనూ, ఆగ్నేయాసియాలోనూ కూడా ఇది కనిపిస్తుంది. అందుచేత మనం అతి జాగ్రత్తలో, పట్టుదలతో అన్నిరంగాల్లోనూ నడవవలసి వుంటుంది"అని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ప్రముఖుడూ, యుద్ధసమయంలో మంత్రివర్గ సద్యుడూ అయిన ఆర్. ఎ. బట్లరు ఈమేర కామన్సు సభలో బ్రిటిష్ విదేశాంగ విధానాన్నిగురించిన చర్చలో అన్నాడు.

టోరీ దృక్పథం

బట్లర్ తన ప్రసంగంలో ఈ కింది అంశాలను తెలియజేశాడు:

పశ్చిమయూరపు సమాఖ్య:—దీనిని సఫలం చేయటానికి మరింత శ్రద్ధగా పని చేయాలి.

జపాన్:-జపాన్ భవిష్యత్తులో ఎటువంటిపాత్రను నిర్వహించవలసినదీ మనం తేల్చుకోవాలి. జపాన్‌తో సంధి ఒడంబడికను చేసుకొనటం బ్రిటిష్ కామన్వెల్తుకు చాలా ఉపయోగకరం.

బర్మా:-బర్మాతో బ్రిటన్ చేసుకున్న సంయుక్తరక్షణ ఒడంబడిక ఫలితాలు ఏమిటి?

ఆఫ్ఘనిస్థాన్:—సోవియట్ - ఆఫ్ఘన్ వాణిజ్య ఒడంబడికపై ప్రభుత్వాభిప్రాయం ఏమిటి? ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర రాష్ట్రాలలో రష్యాకు చాలా స్థంభింపవున్నదని, ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆ ఒడంబడికలోని ఒక అంశంలో అంగీకరించినదన్న విషయాన్ని గమనించాలి.

మధ్యప్రాచ్యం:-మధ్య ప్రాచ్యాన్ని బ్రిటన్ పదులుకున్నదంటే అక్కడి రాజ్యాల్లో తనకు గల స్థానాన్నికూడా కదలుకోవలసి వస్తుంది. మధ్యప్రాచ్యంలో ఉండదలుచుకుంటే మనకు అక్కడొక స్థావరం అవసరం. అక్కడినుంచి మనం మన ప్రాబల్యాన్ని నెరపాలి. సామ్రాజ్య రక్షణ దృష్ట్యా మధ్యధరాసముద్ర విషయంలో మనం ఎక్కువశ్రద్ధ తీసుకోవాలి.

బెవిన్ ప్రసంగం

బట్లర్ మాట్లాడటానికి ముందుగా, బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ విదేశాంగమంత్రి బెవిన్ తన విదేశాంగ విధానాన్ని సమర్థించుకుంటూ మాట్లాడాడు. సామాజిక వ్యవస్థనుపట్టి శత్రుత్వ, మిత్రత్వాలను నిర్ణయించే ధోరణిని సోవియట్ ప్రభుత్వం మార్చుకొనకపోతే, బ్రిటన్, రష్యాలమధ్య పరిష్కారం కుదరటానికి అవకాశం ఏమీ ఉండదని బెవిన్ హెచ్చరించాడు.

"సామాజిక వ్యవస్థనుపట్టి, ఆయా దేశాల శత్రుత్వ, మిత్రత్వాలను నిర్ణయించే ధోరణిని సోవియట్ ప్రభుత్వం మార్చుకొనకపోతే బ్రిటన్, రష్యాలమధ్య పరిష్కారం కుదరటానికి అవకాశం ఏమీ ఉండదు. ఇంతవరకూ ఒడంబడిక కుదరకపోయినదంటే, ఆ ఒడంబడికవలన కమ్యూనిస్టుసిద్ధాంతాలకు మరొక విజయం లభించేట్లు చేయవలెనని రష్యా ప్రయత్నించటమే కారణమని నెప్పవలసివున్నది. కమ్యూనిస్టు సిద్ధాంతాలతోకాక, రష్యా దేశంతో మేము సంప్రదించగలిగితే ఒడంబడిక సాధ్యమేనని నేను విశ్వసిస్తున్నాను" అని అతడు అన్నాడు.

లేబర్ విదేశాంగనీతి

తమ విదేశాంగనీతి ననుసరించి, బెవిన్ ప్రపంచపరిస్థితులు నీర్దిష్టవిధంగా సమీక్షించాడు:

బెర్లిన్: బెర్లిన్‌లో, మేము మాకుగల ఆక్రమణహక్కును పట్టివున్నాము. మేము అక్కడివుండాలనికోరి నిశ్చయించుకున్నాము.

పాలస్తీనా: మే 15 వ తేదీకి ధర్మకర్తృత్వాధికారాన్ని వదిలివేస్తామని మేము చేసిన నిర్ణయానికి మార్పు ఏమీ లేదు. ఉభయపక్షాలకూ సమ్మతంకాని నిర్ణయాన్ని అమలుపరచటానికి (మే 15 తర్వాతి) మా సైన్యాలను ఉపయోగించటానికి అంగీకరించము.

ఆగ్నేయాసియా: ఆగ్నేయాసియా సు రాజకీయంగానూ, ఆర్థికంగానూ అభివృద్ధిచేయటమే మా ఆశయం. ఆ ప్రాంతాల సంపదలన్నిటినీ అభివృద్ధి చేసాము. దానికి ఆ ప్రాంతాలను, బ్రిటన్‌తో అన్ని విధాలా సమన్వయ పరచటం అవసరం. ఆ వుద్దేశంతో సింగపూర్‌లో ఒక సంస్థను నెలకొల్పి, మలయా సమన్వయ మెడ్రోనాల్డును దాని అధిపతిగా నియమిం

(3-వ పేజీ చూడుడు)

హైదరాబాద్ స్వాతంత్ర్యవాంఛకు బ్రిటన్ చేయూత ఇవ్వవలెనట

కామన్సుసభలో బట్లర్ హెచ్చరిక

లండన్, మే 4: కరుడుగట్టిన కన్సర్వేటివ్ సభ్యుడు రిచర్డ్ బట్లర్ యీ రోజు కామన్సుసభలో ప్రసంగించుచూ, హైదరాబాద్ విషయమై ప్రస్తావించెను. హైదరాబాదు సమస్యనుగురించి భారతప్రధాని పండితుజవహర్లాల్ యించుమించు యుద్ధధోరణిలో మాట్లాడెనని, ఇది చాలా అనుచితమని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని హైదరాబాదు స్వాతంత్ర్యవాంఛకు బ్రిటన్ చేయూత నివ్వవలెనని; హైదరాబాదు కోరినట్లయిన కామన్వెల్తులోగూడ చేర్చుకొనవలెనని, హైదరాబాదు కోరే ఈ కోర్కెలు చాల న్యాయసమ్మతమైనవనీ, ప్రభుత్వమునకు రిచర్డ్ బట్లర్ సూచించెను.

హైదరాబాదు సమస్య అనుకొనినంత సులభసాధ్యమైనదికాదు. భారతయూనియన్‌కు జతచేయుటకు లేక యుద్ధమునకు సన్నద్ధమగుట ఈ రెండే హైదరాబాద్‌కు పరిష్కార మార్గము లని నిరూపించగల సమస్యాత్మకమైన సమస్యకాదు అని బట్లర్ అనెను.

కాశ్మీర్ విషయమై ప్రస్తావించుచూ బట్లర్ రష్యా సామ్రాజ్య విస్తరణ తృష్ణను పేర్కొనెను. రాజకీయ పరమైన యే శక్తి రష్యాపై సైనా, ప్రయోగింప బడుటకు రష్యన్ సామ్రాజ్యవాదమును బాగు చర్య సంసిద్ధముగ నున్నదని కాశ్మీర్ సమస్య పరిష్కారము కానియెడల, యిప్పటి కంటె, అనేక రెట్లు జటిలమైన పెద్ద సమస్యగా పరిణమించ గలదని ఐక్యరాజ్య సమితి ఎదుర్కొనే సమస్య లన్నింటికన్నా అతి క్లిష్టమైనది కాశ్మీర్ సమస్యయని బట్లర్ తెలిపెను. శాంతియుత పరిష్కార సాధన నిమిత్తం, జనవాక్య నిర్ధారణకు పేర్పాట్లు జరుగుట ముఖ్యమైన విషయం" అని బట్లర్ అనెను.

న్యూఢిల్లీ, మే 5: ఆంధ్రయూనియన్, మిగతాయూనియన్లు రాజ్యాంగపరిషత్తులకు సంబంధించిన ఆర్థికసంఘ రిపోర్టు సమావేశము నకు జూలై 1 వ తేదీన భారత ప్రధాని నెహ్రూ ఉపదర్శకులుగా ప్రారంభోత్సవము జరిపెను. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీ లీ ప్రారంభోత్సవము జరుపవలసినదని సంఘ అధ్యక్షుడు మన ప్రధాని అంగీకరించెను.

బొంబాయి ఏ. ఐ. సి. సి. తీర్మానముల ఆచరణ

రాష్ట్ర కాంగ్రెసుకు జగుల్‌కిశోర్ లేఖ

న్యూఢిల్లీ, మే 4: బొంబాయి ఏ. ఐ. సి. సి. లో జరిగిన తాత్కాలిక కాంగ్రెస్ ఎన్నికల తీర్మానమును అమలు పరచుటకు తీసుకోవలసిన చర్యలను గూర్చి కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య జుగుల్ కిశోర్ ఒక పత్రములో అన్ని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు తెలియజేసినారు.

అ. భా. కాంగ్రెస్ కమిటీలో వారుకు సభ్యులుగా కాక యదార్థ సభ్యులుగా ఎన్నుకోబడినారు జిల్లా కాంగ్రెస్, తాలుకా కాంగ్రెస్ సభ్యులు ఒక ప్రమాణపత్రముపై సంతకము చేయవలెను. అట్లు చేయనిచో వారు ఎన్నికలకు పోటీచేయు వీలులేదు.

అట్లు సంతకము చేయబడిన పత్రముల లోని ప్రమాణములకు వ్యతిరేకముగా నడిచినవారి చర్యలను రాష్ట్ర కమిటీలచే నియమింపబడిన ప్రమాణపరిశీలన సంఘములు పరిశీలించేయును.

పట్టి జూన్ 13 వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలు సమావేశమై అ. భా. కాం. కమిటీ ఎన్నికలలో పాల్గొనవలెను అని కార్యదర్శి ప్రకటన తెలుపుచున్నది.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ చైత్ర బ॥ ద్వాదశి
1948 సం॥ మే 6 గురువారం
సు॥ ద్వాదశి ఉ 7-17 ఉభా ప 7-57
వర్జ్యం రా 8-40 ల 10-21 కు.
బ॥ త్రయో॥ మే 7 శుక్రవారం
సు॥ త్రయోదశి ప 8-6 తెల్ల ప 9-22.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ చైత్ర బ॥ ద్వాదశి
గురువారం

'కమ్యూనిస్టు ప్రమాదము

ప్రథమ ప్రపంచసంగ్రామానంతరము, ద్వితీయ సంగ్రామారంభమునకు పూర్వము ప్రపంచ రాజ్యములన్నింటిని కలవరపెట్టిన "కమ్యూనిస్టు పెనుభూతము" ద్వితీయ సంగ్రామానంతరము "ఒక సామ్రాజ్యశక్తి"గ పరిణామమంది "అఖిలప్రపంచమును పాదాక్రాంతమొనర్చుకొనుటకు ఉపక్రమించినది." ఈ కమ్యూనిస్టు సామ్రాజ్య విస్తరణను ప్రతిఘటించుటకు ఇతర రాజ్యము లన్నియు సంఘటితమగుచున్నవి. తుదకిది తృతీయ సంగ్రామమునకు దారితీయుచున్నది. ఒకదిని ప్రతిఘటించుటకు మరొకరు తమ బలముల సమీకరించుకొనుచుండిరి. ఇప్పటి వరకు ప్రచ్ఛన్నముగజరుగుచున్న ప్రయత్నములు ఇప్పుడు ప్రత్యక్షముగ, బాహాటముగ జరుగుచున్నవి.

బ్రిటిష్ ప్రధానమంత్రి అట్లీ కమ్యూనిజమును, సోవియట్ రష్యాను మొదటి పర్యాయము అతి నిశితముగ విమర్శించెను. సోవియట్ రష్యాను జార్ కాలపు రష్యాతో పోల్చుచు "అచట పరిపాలకులు మారుట తప్ప వేరు వ్యత్యాసము ఏమియు లేదు. నాగరికతలో పశ్చిమరాజ్యాలు రష్యాకన్న ఎన్నో శతాబ్దములు ముందుకు పోయినవి. సంకుచిత దృక్పథమునకే గాక, సామ్రాజ్యవాదమునకు కూడ రష్యా చెప్పుకొనతగియున్నది." అని మేధోత్సవసందర్భమున ప్రకటించెను. కామన్సుసభయందు సైదేశిక వ్యవహారముల చర్చ నుపక్రమించుచు "కమ్యూనిస్టు సిద్ధాంతముతో గాక రష్యాతో రాజీసాధించుటయైన ఇప్పటికి సంతృప్తికరమైన సమాధానము లభించియుండెడి"దని విదేశాంగ మంత్రి బెవిన్ తెలిపిరి.

జాపాను అన్ని దేశములు నేడు 'కమ్యూనిస్టు ప్రమాదము'నకు గురియైనవి. ఆయా దేశములందలి కమ్యూనిస్టుపక్షములు రష్యా పంచమాంగదళముగ పనిచేయుచున్నట్లు ఆరోపణలు జరుగుచున్నవి. గ్రీసునందు ప్రభుత్వమును పడద్రోయుటకు కుట్రలుపన్ను చున్నారను అభియోగముపై అనేకమంది కమ్యూనిస్టులకు మరణదండనము విధింపబడెను. ఒక నెయ్యిమంది సీ విధముగ ఉరిదీయవలసియుండునని గ్రీస్ గృహవ్యవహారములమంత్రి సూచించెను.

బ్రిటన్, అమెరికాలందు ఇంతటి కఠినమైనచర్యలు గాకున్నను కమ్యూనిస్టు ఉద్యమమును అణచివేయుటకు చట్టరీత్యా కొన్ని చర్యలను ప్రభుత్వము తీసుకొనుచున్నది. భారతదేశమునందు కూడ రాష్ట్రప్రభుత్వములు కమ్యూనిస్టులపై చర్యతీసుకొనినవి. ఆ చర్యలు కమ్యూనిజంపైనగాని, కమ్యూనిస్టు పక్షంపైనగాని కాదని, వ్యక్తిగతముగ కొందరు కమ్యూనిస్టులపైన తీసుకొన్నట్టివెయని పండిట్ నెహ్రూ వివరించెను. దౌర్జన్యమును ప్రయోగించి అధికారమును హస్తగతమొనర్చుకొనుటకు ప్రయత్నములు జరుగుచున్నట్లు ప్రధానామాత్యుడు కలకత్తాలోని ప్రభుత్వోద్యోగుల సమ్మెను ఖండించు సందర్భమున ప్రకటించెను.

తెనుగు జిల్లాలందును, మలబారునందిటీవలను జరుగుచున్న సంఘటనల గమనించిన ప్రధానామాత్యుని ప్రకటనము నిరాధారము కాదని స్పష్టము కాగలదు. సకాలములో ప్రభుత్వము చర్యలు తీసుకొనకపోయిన భారతదేశము మరొక చైనా కాగలదను యభిప్రాయముకూడ ప్రబలుచున్నది. కాని ప్రభుత్వములు ఏ దేశమునందైనను, కమ్యూనిస్టు ప్రాబల్యమునకు హేతువేమొ గ్రహించి పనిచేయవలసియుండును. యుద్ధమువలన ఆర్థికముగ చితికిపోయిన దేశములు రాజకీయముగ సంక్షుభితమైన దేశములు కమ్యూనిస్టు సిద్ధాంత వ్యాప్తికి, కమ్యూనిస్టు పక్ష ప్రాబల్య సంపాదనకు అనువైనవని గ్రహింపవలెను. కమ్యూనిజం ఒక పైశాచిక మతమని ప్రజలదృష్టిని మార్చ ప్రయత్నించుటకంటె వారి ఆర్థికపరిస్థితుల చక్కబరచుటకు ప్రయత్నించిన, ఈ ప్రమాదము, అందుకు కారణభూతమయిన శక్తులు కూడ నిర్జీవమై పోగలవు. ప్రపంచార్థిక, సాంఘిక వ్యవస్థా పునర్నిర్మాణమొక్కటే ఈ సమస్య లన్నింటిని స్థిరముగ శాంతస్థితికరముగ పరిష్కరింపగలదు.

బట్లర్ హెచ్చరిక

జూను 3 వ తేదీ పత్రకమును వివరించుచు భారత సంస్థానములు స్వతంత్ర అధినివేశములు హోదాను పొందజాలవని లార్డు మౌంటు బాటన్ 1947 జూన్ 4 వ తేదీన స్పష్టము చేసియుండెను. "సార్వభౌమత్వము అంతరించుటతో స్వదేశ సంస్థానములు ఏకాత్మాంగపరిషత్తులోనైనను చేరుటకు గాని, లేక తమకను కూలమైన ఇతర ఏర్పాటులను చేసుకొనుటకు గాని సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందగలవు. ఆర్థికవిషయమున గాని, సైనికవ్యవహారమున గాని ఏసంస్థానమైనను బ్రిటిష్‌ప్రభుత్వముతో ప్రత్యేక ఒడంబడిక చేసుకొనగోరుపక్షమున ఆ సంస్థాన ప్రతిపాదనమును నేను బ్రిటిష్ ప్రభుత్వమునకు అందచేయుదును" అని జూన 3 వారానంతరమున పెట్టబడిన పత్రికా సమావేశమున "బ్రిటిష్ ప్రభుత్వము నకును, సంస్థానములకును రాయబారములు అవసరములేదు" అని స్పష్టపరచినిరి. కాని బ్రిటిష్ అధికార వర్గములును, బ్రిటిష్ కన్సర్వేటివ్ లును సంస్థానముల ప్రతి పదోరణిని ప్రోత్సహించు ప్రకటనలు చేసియుండిరి.

సంస్థానములు విషయమున బ్రిటిష్‌ప్రభుత్వ వైఖరి ఎంత సందిగ్ధముగ నున్నదో, బ్రిటిష్ కన్సర్వేటివ్‌ల వైఖరి అంతకన్నస్పష్టముగ, అంత అసందిగ్ధముగ ఉంటూవచ్చినది. సంస్థానములు సార్వభౌమత్వ మంతరించుటతో సర్వాధికార సమన్విత స్వతంత్రరాజ్యములైనవి కనుక ఏసంస్థానమైన బ్రిటిష్ కామన్వెల్తుసభ్యత్వము నర్థించిన, బ్రిటిష్‌ప్రభుత్వము సానుభూతితో పరిశీలించి సమ్మతింపవలెనని ప్రతికూలపక్ష నాయకులు అధికారపక్షపు బిల్లును కామన్సు సభ చర్చించునందర్భమున సూచించియుండిరి. కనుక మొన్నటివరకు కామన్సుసభలో విదేశాంగవ్యవహారములపై ప్రసంగించుచు ఎల్. ఎ. బట్లర్ హైదరాబాదు స్వాతంత్ర్యప్రతిపత్తిని గుర్తించి ఆనంస్థానమునకు బ్రిటిష్ కామన్వెల్తు సదస్యత్వమును ప్రసాదింపవలసిన దని సూచించుట ఎవ్వరికిని లక్ష్యము చిక్కనిపని. గతసంవత్సరము జూలై 15 వ తేదీన అధికారపక్షపు కన్సర్వేటివ్‌ప్రధానులైన పండిత జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గమున అంగీకరించుటకు నిరాకరించిన జనాధిపతి మహమ్మదాలీ జిన్నా హైదరాబాదు సంస్థానమున కుండెననియు అది దాదాపు ఫ్రాన్సు అంతవిస్తీర్ణము కలిగియున్నదనియు చెప్పి మున్ముందు ఏసంస్థానమైనను బ్రిటిష్ కామన్వెల్తుస్వామ్యమును కోరునెడల బ్రిటిష్‌ప్రభుత్వ మట్టికోరికను తిరస్కరింపరాదని వీసు విజ్ఞాత్రముగ సూచించిరి.

బ్రిటిష్ అధికారులు ఈ సూచనలకు విస్పష్టమైన సమాధానములు ఇచ్చియుండనందునే బట్లర్ తిరిగి ఇపుడు హైదరాబాదు సంస్థాన ప్రసక్తి తెచ్చియుండెను. గవర్నరు జనరల్ రాజనీతిజ్ఞత, సంస్థాన శాఖామంత్రి సమాధాన వైఖరి, సామర్థ్యమువలన ఒక్క హైదరాబాదు కాశ్మీరు సమస్య తప్ప మిగత సంస్థానముల సమస్యలన్నియు పరిష్కారమై పోయెను. ఇపుడు బ్రిటిష్ ప్రభుత్వమునగాని, బ్రిటిష్ కన్సర్వేటివ్‌లనగాని చేయునదేమియు లేదు.

'కాని ఇండియా కార్యదర్శిగ లార్డు లిస్టోవెల్ గత జూన్ 4 వ తేదిన ప్రభువుల సభలో భారత సంస్థానములు అధినివేశ ప్రతిపత్తికి అర్హతలు పొందుట అనునది విషయము కానేమి చెప్పదలచలేదని ప్రకటించినందున హైదరాబాదు సంస్థానము, బ్రిటిష్ కన్సర్వేటివ్‌ల సహాయముతో స్వతంత్ర ప్రతిపత్తి సంపాదనకు కృషిచేయుచున్నట్లు ఇప్పుడు స్పష్టపగుచున్నది. పర్ వాల్టర్ హూంక్టన్ భూమిక ప్రత్యేకము గమనింపవలసియున్నది.

జూన్ 21 వ తేదీన లార్డు మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్ పదవినుండి విరమించును. జులైలో సమావేశమగు రాజ్యాంగపరిషత్తు భారతదేశమునకు బ్రిటిష్ కామన్వెల్తులో ఉండగల సంబంధమును నిర్ణయింపవచ్చును. బ్రిటిషు అధికార, అనధికార వర్గముల వైఖరి ప్రధానముగ ఈ నిర్ణయముపై ఆధారపడియుండెను. నైజాంప్రభుత్వఘుహాత ఇందుకే నిరీక్షించుచున్నది. బట్లర్ ప్రసంగోద్దేశ మేమైనను, భారత అధినివేశప్రభుత్వమున కది సకాలములో జరిగిన హెచ్చరికయనియె భావింపవలసియుండును.

కచ్ సంస్థాన పరిపాలనము

జూన్ 1 న ఇండియా ప్రభుత్వ స్వీకరణము

న్యూఢిల్లీ, మే 4: ప్రత్యాహారచనా విధానమునందు అత్యంత ప్రాముఖ్యము వహించు పరిహద్దు సంస్థానమగు కచ్చి పరిపాలనమును ఇండియా ప్రభుత్వమువారు జూన్ 1 తేదీనుండి తమ చేతులలోనికి తీసికొందురని తెలియుచున్నది.

కచ్ ప్రజామండలి నాయకులును, ఇండియాప్రభుత్వ సంస్థానశాఖవారును, కచ్చి మహారావ్ గారును ఢిల్లీకి చర్చలు జరిపినమీదట ఈ నిర్ణయము జరిగినదని విశ్వసింపబడుచున్నది. ఈ సంస్థానము ఛీఫ్ కమిషనరు రాష్ట్రమగు అనుకొనుటకుగలదు. ప్రజామండలివారు ఎంచుకొను నాయకుల సహాయముతో ఛీఫ్ కమిషనరు పరిపాలనము సాగించును. సంస్థానాధీశుని స్వంత ఖర్చు కిన్నవలసిన ధనముగూడ నిర్ణయింపబడెనని తెలియుచున్నది.

కచ్ నాయకులు నేడు సంస్థానశాఖా కార్యదర్శి శ్రీ వి. పి. మేనన్‌గారిని కలిసికొని మాటలాడిరి.

పరిపాలన విషయములో కచ్చి ప్రత్యేకముగా నుండును. కచ్ మహారావ్‌తో సమాలోచనలు జరిపినమీదటగాని ఈ స్థితిలో మార్పు గావింపబడదు. ఇండియా ప్రభుత్వమువారును కచ్చిమహారావు గావించుకొన్న ఒడంబడికయందు మహారావు వ్యక్తిగతమగు హక్కులు అధికారములు విరుగుట యికవిమోచనగూడ నుండుటకు యేర్పాటుకలదు. మహారావుగారి దేశభక్తికి ఇండియాప్రభుత్వమువారు, సర్దార్ పటేలు అత్యంతము ఆనందించుచున్నారు. ఆయనను ప్రశంసించుచున్నారు. కచ్చిపరిపాలనమును యితరరాష్ట్రముల పరిపాలనముతో సమముగా చేయుదురని ఇండియాప్రభుత్వమువారు కచ్చిమహారావుకు వాగ్దానము గావించియున్నారు. (అ. ప్రె.)

బెల్జియం మంత్రివర్గ పతన సూచన

కాథలిక్ పాఠశాలల సమస్యపై అభిప్రాయ భేదములు

బ్రస్సెల్స్, మే 4: బెల్జియం ప్రధాన మంత్రి పాల్ హెన్రీ స్పాక్ తన ప్రభుత్వపు రాజీనామాను రేపు బెల్జియం రాజుకు దాఖలు చేయనిశ్చయించినట్లు తెలియుచున్నది. కాథలిక్ స్వతంత్ర పాఠశాలలకు ప్రభుత్వము ధనసహాయము నిచ్చుట విషయమై 75 సంవత్సరముండీ ఆమోదయోగ్యమైన ఆ యితీగా వచ్చుచున్న వివాదమునకు ప్రధాని స్పాక్ తన పోషకపక్షపు పార్టీకి పక్షులు పెరిగినందున తన మంత్రివర్గమును పదవి నేయుట కారణము నిశ్చయించినట్లు కనుపడుచున్నది. రేపు మంత్రివర్గము సమావేశమై రాజీనామాపత్రమును విచారించవలసిన దని సూచించుట ఎవ్వరికిని లక్ష్యము చిక్కనిపని. గతసంవత్సరము జూలై 15 వ తేదీన అధికారపక్షపు లిబరల్ ప్రధానియైన పీటర్ విలియం విస్కౌంటు నెల్లడించియుండిరి. బ్రిటిష్ అధినివేశములయందున్న జనాధిపతులయిన జనాధిపతి హైదరాబాదు సంస్థానమున మిశ్రమమంత్రివర్గము నేర్పరచెను.

'సరిహద్దుల విషయమై తమిళ నాయకులతో సంప్రతింపులు జరిపి ప్రయోజనం లేదు'

ఆంధ్రరాష్ట్ర సంపాదనకు జరిగిన ప్రయత్నముల వివరిస్తూ ఆచార్య రంగాగారి లేఖ

ఆచార్య రంగాగారికి విశదముగా వ్రాయుచున్నారు:

"ఆంధ్ర రాష్ట్రం" అనే విషయముపై మీరు ఏప్రియలు 29 తేదీన వ్రాసిన సంపాదకీయం యే మాత్రం న్యాయంగా లేదని మనది చేయవలసి వచ్చినందులకు విచారించుచున్నాను. జరిగిన అన్ని విషయాలు మీకు తెలియకుండుటనే అటుల వ్రాసియుండి నమనుకొంటున్నాను.

అసలు పండిట్ జవహర్‌లాలు, ఆంధ్ర రాష్ట్ర సందర్భములో "పునర్మాలు కాకండి" అని సలహానే లేదు. ఆ మాట, హైదరాబాదుకు సందర్భించిన చర్చలలో, రాయబారవర్గము గుర్తించినదే కాక, ఆ సమస్యపైన చర్చించుకొనుచున్న అనేకులు గురించి తనకున్న మనోబాధ నెర్పరచుచూ సల్కిన హెచ్చరిక. కనుకనే అచ్చట చేరిన వారెవ్వరు దానికి నిర్వేరపడలేదు.

ఆ రాయబార వర్గమును, రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ, హైదరాబాదు విషయమై పండిట్ నెహ్రూ గారితో చర్చించుటకే రమ్మనచిన్నది. అందులకే, బొంబాయిలో చేసిన అఖిల భారత కాంగ్రెసు సభ్యులనే గాక, తదితర ఆంధ్ర కాంగ్రెసు ప్రముఖులనుగూడపిల్చి, పండితజి నెహ్రూతో చర్చించుకొనుటకు అవకాశం కల్పించితిని. ఈ ప్రయత్నము తప్పుగాదని మీరుకూడ అంగీకరింతురనియే నా విశ్వాసము.

ఢిల్లీలో జరిగిన వర్కింగుకమిటీ సమావేశమందే, నేనూ, డాక్టరు పట్టాభిగారు చొరవ చేసుకొని, వొక్క ఆంధ్ర రాష్ట్రము గురించేకాక, నూతన రాష్ట్రాల నిర్మాణమునుగురించి తగిన హెచ్చరిక తేయగా, పండిట్ నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ గార్లు సుహృదయమైన చర్చలు చేసి, తగిన యేర్పాట్లు చేసెదమనిరి. ఈ విషయాన్ని బహిరంగ పరచలేదు. కారణమూ, ఆ పెద్దలు అనుకున్న పని చేయుదురకు ప్రకటనలు చేయకుండుటయే మంచి దనుకొంటిని.

ఐతే, పెద్దలు ప్రకాశం, కాళేశ్వరరావుగారలు బొంబాయికి వచ్చిరి గనుక, వారికీ విషయం చెప్పుట ధర్మమను కొంటిని.

రాయబారవర్గమందు సాల్గాని, చర్చలు చేసినవారికి విషయం తెలిసియుండెను. ఐనప్పటికి, రాష్ట్ర సంపాదన గురించి మనవాళికున్న అత్యంతాతురతవల్ల, కొందరు, మున్ముందుగానే ఆంధ్ర రాష్ట్రమునుగురించి పండితులు గారిని హెచ్చరించిరి. అందు పల్ల వట్టమేమి కలుగలేదు; పైగా వారు సహృదయులై సౌహార్దత్తితో, కుటుంబ మందలి పెద్దలోడి కుటుంబీకులతో మన్నట్లే, మనపిల్చి ప్రేమతో అన్ని సాధక బాధకాలు నెహ్రూగారు లెత్పిరి. చర్చించిరి.

ఇట్టి పరిస్థితులలో, నేను పంపిన వార్తను గమనించక, అచ్చటి చర్చలలో దూరాలు నెవులు చింపకుంటూండిన వారెవ్వరో యెందులకో యిచ్చిన తప్పుక్రిందులు వార్తనే ప్రధానము చేసిరి. వార్తాహరులు. ఐనప్పటికి, ఈ చిన్నవార్త నాధారపరచుకొని, మీరంతగా విమర్శింపబూనుట ధర్మమా?

తమిళనాడు వారితో రాజీ పడుతుంటే రాయబారాలు జరుగుటకు హక్కులు కల్పించాలనున్నదేమో నని మీరు సూచించుచున్నారు. ఇది యెంతియు ఆశ్చర్యకరము. మంత్రి వర్గములో ఆంధ్ర, తమిళ సభ్యులుండియు రాజీని చేసుకొలేకున్నారు. ఆంధ్ర తమిళరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులిద్దరు, చక్రవర్తి గౌరవనీయులు ప్రకటించుటకో గద్దెను, నేను మాధులు చెప్పించుకునే, ఈ విషయాలను "వాంఛిత త్రిబ్బుగలు"కు వదులుకొనుటెలుగుంచి దనుకొనిని. ఈ విషయము ప్రకటించ వలసిన అవసరం లేదనుకొనే పత్రికలకు తెలుపలేదు.

తిరిగి బొంబాయిలో యీ మాట తమిళనాడు నాయకులతో చర్చించితిని. ఎంతగా మాట్లాడుకున్నా, మద్రాసు సంతా తమిళ పదవులాలం టూనువారు, ఆంధ్రరాష్ట్రము నేర్పరచుకొని, మద్రాసును వదలి, మన మంత్రివర్గము, కాకినాడ ఆంధ్రజిల్లాలలో నెన్నటయిన రెండు తాత్కాలిక ఆఫీసు నేర్పరచుకోవాలన్నారు. కనుకనే అచ్చట మద్రాసులో వుండనివ్వరట.

ఈ మధ్యనుకు అంగీకరిస్తే నాపాలో రాజీ పడుతుంటే, ఇందులకు నే సంగీకరింపలేను. కనుకనే మహాన్నుకు సూచించినట్లుగాగాను, శ్రీ కళా వెంకట్రావు గారితో చెప్పినట్లుగాని, మీ రేసంపాదకీయమందు సూచించినట్లుగాని ఆంధ్రకాంగ్రెసు సంఘము నేర్పరచినను, ఇప్పుడున్న పరిస్థితులలో రాజీ కుదుర్చుట దుస్తరమని నా తలంపు. కాదన్నవారు వోమారు తమిళ నాడునాయకులతో చర్చించి చూచుట మంచిది.

ఇట్టి పరిస్థితులలో వోపిక వహించి, పరిహద్దు నిర్ణాయకసంఘము వచ్చునరకు, మనలో మనం బలహీన పడకుకోరుచుంటు తనుకు.

ఒక్కమాట చెప్పవలచినాను; రాష్ట్ర సంపాదన గురించిన ప్రతి ప్రయత్నమందూ, పెద్దలు ప్రకాశం, పట్టాభిగారలను ముమ్మందు సంప్రదించుచూ, వారి అంగీకారమును సంపాదించుచూ, నాకు చేతనైనంతవరకు వ్యవహరించుచున్నాను. ఆంధ్రప్రజలు నేను చేయుచున్న సహకార ప్రయత్నములందు విశ్వాసము కల్గియున్నారనటమే నా తలంపు. ఫలితము భగవదధీనము!

పట్టాభిగారి ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

కాదు. 1947 లో పొందిన మార్పులవల్ల 290-వ సెక్షనులోని ప్రతి బంధకములు తొలగినవి. అందుకు సంబంధించిన రాష్ట్ర మంత్రివర్గముయొక్క, కేంద్ర మంత్రివర్గముయొక్క నిర్ణయమైతే తన ఉత్తరువుతో ఏ రాష్ట్రమునైనను ఏర్పాటుచేయుటకు, ఆ సెక్షనులో ఆ మార్పులవల్ల గవర్నరు జనరలుకు అధికారము లభించెను. ఈ ఏర్పాటు ననుసరించియే ఒక సంఘము నియమింపబడునని మేమాశించు చుంటిమి. మరి పరిహద్దులు సంగతేమిటని అడుగవచ్చు. ముందు చేయవలసిన పనులు ముందు చేయవలెను. ఈ సంఘము రెండు మాసములలో తన నివేదికను తయారు చేసిన అనంతరము పరిహద్దు నిర్ణయ సంఘమును నియమించెదము.

ప్రశ్న: రెన్నపట్నం సంగతి ఏమిటి?

సమా: ఒకరులేక అంతకన్న హెచ్చు మందితో కూడిన పరిహద్దు నిర్ణయసంఘము ఆవిషయము తేల్చును. వారికి అప్రతిహతమైన అధికారముండును.

ప్రశ్న: బొంబయి విషయం?

సమా: అదీ అంతే.

ప్రశ్న: ఇది ప్రత్యేక రాష్ట్రముగ ఏర్పాటగునా?

సమా: పరిహద్దు నిర్ణయసంఘము వారి నడగండి.

ప్రశ్న: ఆసంఘము ముందు మన వాదము తెలుపవలదా!

సమా: తెలుపవలెను. ప్రతివారికి తమ అభిప్రాయము తెలుపుకొను హక్కున్నది. ఏదో ఒక భాషాప్రాంతము విషయమే కాదు. దానితో సంబంధము గల యితర ప్రాంతములు విషయమైకూడా తమ వాదమును తెలుపుకొనవచ్చును.

ప్రశ్న: ఈ సంవత్సరము ఏప్రిల్ మాసాంతమునకే భారతమాత్రంగా రాష్ట్రం ఏర్పడి పనిచేయుచుండునని, తర్వాతి సంఘము నియమింపబడునని అనుకొనుటకు జరిగినది కదా?

సమా: నేను అటువంటి ప్రకటన ఏదీ చేయలేదు. ప్రకటనలకు, లేమంటుట తాము మంచుకు వచ్చినపుడే చేస్తు ఉన్నది, ఐతే, ప్రతి సర్వాయము తరువాతది మొదటి దానిని తోసిరాజను నను విషయము విమర్శనలు సంచుచుండును. రాజకీయపక్షాలకు జ్ఞాపకశక్తి ఆట్టేఉండదు. ప్రజలకుకూడ, నాలాగ పున్నలోపం జ్ఞాపకశక్తి ఉండదేమే. గంగను స్వర్గలోకమునుండి భూలోకమునకు తీసుకువచ్చిన భగీరథునితో సాటి తెచ్చుకొనుటకు కోరిక కనిపించుచున్నది. కాని అసలు భగీరథుడు తెల్ల పనిని పత్రికలలో ప్రచారము లేకుండనే చేసియుండుట అమ్మస్థితి. ప్రస్తుతము పరిహారుకొని ప్రయత్నములు సేయుట ప్రయోజనము మూరమున నేడుండును. ఆంధ్రులకు నేను ఉద్యోగిధనుడ ఏమను, వారు ఆంధ్రరాష్ట్రము విషయమును విభజించుటెలని రాష్ట్రమే వారినంటి పడిపోవును.

మే 8 న యస్.సా ఉరి

రంగూన్, మే 4: ఆంగ్ సాన్ హత్యలో ప్రమేయమున్నదని ఆరోపించబడిన మాజీ ప్రధాని యుసాన్, ఆరుగురి 7 మంది అనుచరులు మే 8 వ తేదీన ఇక్కడి జైలులో ఉరి తీయబడుట లేస్తు మరి బర్మా ప్రభుత్వము నేడు ప్రకటించినది. యుసాన్ చేసినట్లుగా, కిరీటాన్ యిచ్చిన క్షమాధికారము ఉపయోగించి యుసాన్ శిక్షను ద్వీపాంతరవాసముగా మార్చబడినది.

ఈ ఫసలీ ఆహారపరిస్థితి ఆశావంతంగానే ఉంది

కంట్రోల్ రద్దువిధానంలో మార్పు రాదని మంత్రి రాజన్ ప్రకటన

చెన్నపురి, మే 5: ఢిల్లీ ఆహారవిషయ సమావేశం ఫలితంగా ఈ ఫసలీ ఆహారపరిస్థితి మద్రాసు రాష్ట్రంలో ఆశావంతంగానే వుందనీ, కంట్రోల్ రేషనింగుల రద్దువిధానంవల్ల ఎట్టి అనర్థకం ఇంతవరకూ వాటిల్లనందువల్ల ఈ రద్దు కార్యక్రమంలో మార్పుండకుండా అనుసరించబడుతుందనీ మద్రాసు ఆహారశాఖామంత్రి డా॥ రాజన్‌గారు నేడుదయం సెంట్‌జార్జికోటలో పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రకటించిరి.

ఇతర రాష్ట్రాలలో అదనపు ధాన్యాలను చెన్నరాష్ట్రానికి కేటాయించలేదని భారతి ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి ఫలితంగానూ, బిజేపాలనుండి 1946, 1947 సంవత్సరాల్లో భారతదేశానికి రావలసిన ధాన్యాలు ఈ సంవత్సరం దిగుమతి అవుతున్నందువల్లనూ, ఇంతలో చెన్నరాష్ట్రానికి కేటాయించి అధికభాగం సంపగలదని భారతి ప్రభుత్వం జాబ్దాన మిచ్చినందువల్లనూ ఈ సంవత్సరం కనువుబాధ ఉండదని మంత్రిగారి అభిప్రాయం. ప్రస్తుతపు 8 అవున్సుల రేషన్ తగ్గించవలసిన అవసరంలేదని మంత్రిగారు నిశ్చయంగా చెప్పుటూ, పిలైనచో 2 అవున్సులు హెచ్చించు అవకాశం కొంత ఉండవచ్చునని సూచించిరి. సమావేశానికి ఆహారశాఖా కార్యదర్శి, సివిల్ సప్లయిస్ కమీషనరు, సమాచారశాఖ డైరెక్టరుకూడా వచ్చిరి.

ఢిల్లీలో రాష్ట్రప్రధానులు, ఆహారశాఖా మంత్రులుసమావేశంలో కంట్రోల్ రద్దువిధానం స్థిరంగానే జరుగుచున్నట్లు ఏకాభిప్రాయం కలిగింది. రేషనింగు, కంట్రోల్ రద్దువిధానంలోకి ఎట్టిమార్పు లేకుండా అనుసరించుటకు నిశ్చయించబడినది. ఇంతవరకూ రద్దుఅయిన ప్రాంతాల్లో మొదట అందరూ భయపడినట్లు ఎట్టి అనర్థకం సంభవించలేదు.

కంట్రోల్ రద్దు కారణాన ధాన్యాల ధరలు పెరుగుతవని అందరూ భావించినారు. 'బొంబాయి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నూరింట 300 వంతులు ధరలు పెరిగినవి కూడా. ఈ అట్టి ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే చెన్నరాష్ట్రంలో రద్దు విధానం జయప్రదంగానే సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ ధాన్యపు ధరలు నూటికి జామాసాను 15 వంతులు మాత్రమే పెరిగింది. ఇదేమంత కీడుకాదు. ఈ నాటి సామాన్య వస్తువుల ధరల పెరుగుదలను బట్టిచూస్తే ఇది న్యాయమేనని తోచగలదు. ఈమాత్రం ధర పెరుగుదలవల్ల ప్రజా పరిస్థితులు కష్టే అవకాశం లేదు. అందువల్ల రద్దు విధానమును ఎప్పటికీతీగానే అనుసరించుటకు ప్రభుత్వం నిశ్చయించింది. అయితే ఒక్కనారిగా రాష్ట్రమంతటా రేషనింగు కంట్రోల్ రద్దు చెయ్యాలని ప్రభుత్వోద్దేశంకాదు. క్రమ క్రమంగా రద్దు ప్రవేశపెట్టబడుతుంది.

ధరలు

ధరల గురించి ఢిల్లీ సమావేశంలో గరిష్ఠ ప్రమాణాలు నిర్ణయించి బయటపెడతనని సూచించబడింది. ఈ రాష్ట్రంలో ఇది పరులో అట్టు నిర్ణయించబడింది. అయితే ఆ ధరలకే ధాన్యాల అమ్మకాన్ని కట్టుబడ చేయడం కష్టం. దీనికి ప్రభుత్వానికి అసాధ్యమైన హేతువులున్నవి. ఏ వర్తకంలో కాని ఇప్పుడు ధరలు నిలకడగా లేవు. ఇది ముఖ్యమైన హేతువు.

ఆధిక్యధరలకు అమ్మువారిపై నేరం ఆరోపించి శిక్షించడం ఒక పరిహారమే కాని, అది అసాధ్యమేనని తెలుస్తున్నది. ఇతర వస్తువుల ధరలు నిలకడగా లేనందువల్ల ధాన్యం ధరలను లేక్కువగా బంధించి ఉంచడం అంత వివేకమైనపనికాదు.

అందుల్లనే చౌక ధరలకు బియ్యం మొదలు ఆహారవస్తువులను అమ్ముటకు ప్రభుత్వం చౌక దుకాణాలను కొరత జిల్లాల్లో స్థాపించింది. ఇదొక్కటేమార్గమని తోచింది. అది మన రాష్ట్రంలో ఫలవంతమైనదనీ, ప్రతి మాసమూ సాలు కోటాలుగా ఇవి నిర్ణయించబడినవి, మొదటి మూడు మాసాల్లో నిర్ణయించబడిన మొత్తాలు, వాస్తవంగా వచ్చిన మొత్తాలు ఈ క్రింద పటముగా ఇవ్వబడినవి.

బియ్యం 57,104 టన్నులు, 46,145 టన్నులు. గోధుమపైరా 10 వేల టన్నులు, 1874 టన్నులు జొన్నలుపైరా 60645 టన్నులు, 125681 టన్నులు.

ఇంకను మూడు మాసాల భాగంలో ఏప్రిల్ 24 వ తేదీవరకు బియ్యం: 110000 టన్నులు 39780 టన్నులు గోధుమపైరా 20000 టన్నులు, 5450 టన్నులు జొన్నలు. పైరా 50000 టన్నులు 10458 టన్నులు అవగా బియ్యం పరిమితి అనుకున్న మొత్తంకంటె చాలా తక్కువగా ఉంది. జొన్నలు అధికంగా వచ్చినవి.

(3-వ పేజీ చూడుము)

నిజాం ప్రభుత్వానికి మరో శ్రీముఖం

ఇండియా హైద్రాబాద్‌ల సంఘర్షణ తప్పదా ?

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 4: హైదరాబాద్ విషయమై ఇటీవల పండిట్ నెహ్రూ భారత ప్రభుత్వ వైఖరిని విశదీకరించుచూ నిర్దుష్టమైన ప్రకటన చేసినప్పటికీ, భారత దేశమునకు, హైదరాబాదుకు మధ్య సంఘర్షణ తప్పదేమనే న్యూఢిల్లీలోని వర్గముల వారు భావించుచున్నారు.

నిజాం ప్రధాని లాయక్ అలీ ప్రకటనవల్ల ఒనగూరిన దేమియు లేదని, భారత ప్రభుత్వ కోరికలలో నూటికి యిరువది పాళ్లయినను నిజాం ప్రభుత్వము ఆమోదించలేదని ఢిల్లీ వర్గములవారు అభిప్రాయపడుచున్నారు.

రాజాకార్ సంస్థ విచ్ఛిత్తి, వెంటనే బాధ్యతాయుతమైన తాత్కాలిక ప్రభుత్వ స్థాపన రాజ్యాంగ పరిషత్ నిర్మాణము, రాజకీయ ఖయిదీల విడుదల—ఇవి భారత ప్రభుత్వ ప్రధాన కోర్కెలు. పండిట్ నెహ్రూ యిటీవల బొంబాయిలో ప్రసంగించుచూ చెప్పినట్లు, హైదరాబాద్ వ్యవహారములకు సంబంధించి, భారత ప్రభుత్వ ఒక్కొ యించుమించు గతించెను.

హైదరాబాద్ వ్యవహారము పరిష్కారము కావలెననే భారత ప్రభుత్వాభిమతము. అంతేగాని సుదీర్ఘమైన ప్రకటనలతోను, అంతు పంతులేని సమావేశములతోను కాలహరణం చేయుట భారతప్రభుత్వం అభిలషించుట లేదు. కనుక, భారత ప్రభుత్వము, తన ప్రధాన పరిశరములు మరి రెండుకపరి నిజాం ప్రభుత్వమునకు తెలుపుచూ, తన వైఖరిని విస్పష్టం చేయుచూ, యీ వారము లోపుగా ఒక లేఖను నిజాం ప్రభుత్వమునకు పంపనున్నట్లు తెలియుచున్నది.

నైజాం మంత్రివర్గ పునర్నిర్మాణ యత్నపం

హైదరాబాదు, మే 4: స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారిని విడుదల చేయు విషయమై నైజామ్ ప్రభుత్వము శ్రద్ధగా నాలోచించుచున్నది. ఈ లోపునే ప్రస్తుత మంత్రి వర్గమును పునర్నిర్మించు విషయముగూడ పరిశీలింపబడుచున్నదని నాకు తెలిసినది. ఇట్లు జరిగినచో నూత్న మంత్రివర్గంలో 4 గురు ఇత్తెహాద్ ప్రతినిధులు, 4 గురు కాంగ్రెస్ ప్రతినిధులు, ఉండగలరట. మరియు షెడ్యూల్డు కులములకుండి ఇద్దరు, నిమ్నజాతులనుండి ఒకరు, షెడ్యూల్డు తెగల ఫెడరేషన్‌నుండి ఒకరు, ఒక లింగాయతీ, బహుశా ఒక క్రైస్తవుడు, నైజామ్‌చే నియమింపబడిన మరొక 4 గురు సభ్యులుగూడ నుందురు. నైజామ్ తానే తన ప్రధానమంత్రిని, ఉప ప్రధానినిగూ నియమించునని తెలియుచున్నది.

రజాకార్లలో అన్ని మతములవారున్నారట

కాశింరజ్వీ ప్రకటన

హైదరాబాద్, మే 4: "రజాకార్ సంస్థలో హిందువులు, ముస్లిములు, సిక్కులు, మెథడిస్టులైన అన్ని మతాలవారు కలరు. వారు తమ శిబిరములలో ఒకచోట భోజనం చేయుట, ఒకచోట ఉండుట, కలిసి విద్యాభ్యాసములలో పాల్గొనుట మొదలైనవి జరుగుచున్నవి. ఎవరి మతానుసారముగవారు ప్రార్థనలు జరుపుకొనుచున్నారు. కులమత విభేదాలు యనునదేకే ప్రజలందరూ సమానే రుసేస్, హైదరాబాద్ స్వాతంత్ర్యమును కాంక్షించుటే రజాకార్ల ఆశయములు. కాబట్టి యథార్థంగాచూస్తే రజాకార్ సంస్థ అన్నిమతములనూ ఐక్యముచేయగల సంస్థ అని తెలియగలదు. అందువలన మీరు ప్రతి విద్యార్థినీ ఒక రజాకార్‌గా మార్చుటకు ప్రయత్నించవలెను," అని ఇత్తెహాదుల్ ముస్లిమీన్, రజాకార్ సంస్థలనాయకుడు కాశింరజ్వీ ఈమధ్య ఇక్కడ జరిగిన ఉపాధ్యాయుల సమావేశమున హెచ్చరించెను.

"ప్రేమ నిలచి హైదరాబాద్ బాగున్ని సంపాదించిన దానిని తాను జయించలేమని ఇండియన్ యూనియన్, కాంగ్రెసులు భయపడుచున్నవి. ఇండియా, పాకిస్థానులవలె ఎటువంటి విషయసమస్యలు లేకుండా, హైదరాబాద్ శాంతికి ఆలవాలమై యున్నది," అని ఆరడు ఆనెను.

కోయంబత్తూర మిల్లుల సమస్య పరిష్కారమవు?

ఉదకమండలము, మే 4: చాలకాలము నుండి సాగుచున్న కోయంబత్తూరు మిల్లు సమ్మె కేరళీయులతో అంతమై, దివంగతులగూ తేసి పిస్టలవంతున అన్నిమిల్లులు పని చేయ మొదలిడునని తెలియుచున్నది.

పాలస్తీనాకు అరబ్ సేనావహినులు

(1-వ పేజీ తరువాయి)

సమాస్కస్‌నందు అరబ్ యుద్ధ నిర్వహణ సమితి ఆమోదించెననీ, యీ వ్యూహములలో యీ దిగువ నుదహరించిన విధంబు పరుపబడెనని కొన్ని వార్తలను బట్టి తెలియుచున్నది. ఇవి: ఉత్తర పాలస్తీనాపై సిరియా లెబనీస్ సేనలు మధ్య పాలస్తీనాపై ట్రాన్స్‌జోర్డాన్ అరబ్ దళము, ఇరాక్ సైన్యములు, దక్షిణ పాలస్తీనాపై 15 వేల ఈజిప్షియన్ సేనలు పంజాయాత్ర చేయుట.

ట్రాన్స్‌జోర్డాన్‌లో యుద్ధ సన్నాహములు

ట్రాన్స్ జోర్డాన్ అంతటా యుద్ధసన్నాహములు శరవేగముతో సాగుచున్నవి. శత్రుఘ్నుల తోను, యుద్ధరంగమునందు ప్రయోగించు సాయుధ శకటములతోను, అరబ్ సైన్య దళములు సమీకృత మగుచున్నవి. వేలకు వేలుగా సైన్యములోకి సమీకరింపబడిన గ్రామీణులకి త్వరత్వరగా సైన్యశిక్షణ ఒసంగబడుచున్నది.

అరబ్ లెజియన్ సైన్యములకు ట్రాన్స్ జోర్డాన్ రాజైన అబ్దుల్లా సర్వ సేనాపతిగాను అరబ్ 'పాలస్తీనా విముక్తి సైన్య మునకు చెందిన వాలంటీర్ దళములకు జనరల్ సెఫావత్ పాషా అధిపతిగాను ఉండెదరని తెలియవచ్చెను.

పాలస్తీనా విముక్తి సైన్యమునకు సంబంధించిన యుద్ధరంగపు సేనాని, ఫౌజియన్ దిఆల్ కావక్జీ జరూసలేం ప్రాంతమందు, 5 వేల అశ్వదళ సైన్యము తోను, స్థానికముగా అక్కడ పోరాటము సాగించుచున్న వారి తోడ్పాటుతోను, ఎదురుదాడి ప్రారంభించుటకు సన్నద్ధుడు చున్నాడని తెలియుచున్నది.

ఇర్గున్, హగానా, లకు చెందిన యూదు సైన్యములో అగ్రశ్రేణిలో నిలువబడి పోరాడగలవి 20 వేలు ఉండునని, వీటికి తోడుగా 40 వేలు సహాయ సైన్యము కలదని అనుకొనుచున్నారు.

ఐక్యరాజ్య సమితికి అబ్దుల్లా సూచన

పాలస్తీనాలో ప్రస్తుతము సాగుచున్న చిత్రవధ సరిక్రట్టుటకు మార్గాంతరము, పాలస్తీనాయందలి యూదులకు అరబ్ జాతీయతే నొసగి, యావత్తు పాలస్తీనాను అరబ్ రాజ్యముగా తయారుచేయుటేనని తెలుపుచూ, ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా ఐక్యరాజ్య సమితికి ఒక తంతి సందేశమును పంపెను.

